
నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి


నర్సాపూర్‌లో కుట్టు మిషన్ కుడుతూ వినూత్నంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● మహిళలకు నెలకు రూ.3000 సౌభాగ్యలక్ష్మి అందిస్తాం: ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, నవంబర్ 15: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు 'సౌభాగ్య లక్ష్మి'పథకం ద్వారా నెలకు రూ.3000 జీవన భృతి అందిస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫేస్టోను తూచా తప్పకుండా అమలు చేస్తాడని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని, సీఎం ప్రత్యేక చొరవతో నర్సాపూర్ మున్సిపాలిటీ అన్ని విధాలా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో వీధివీధికి సీసీరోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణాలను చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి సునీతారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అశోక్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ ఎంపీపీ లలిత, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, కౌన్సిలర్ లక్ష్మీనగేశ్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు రావూ ఫ్, బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, షేక్‌హుస్సేన్, ఆంజనేయులుగౌడ్, సాగర్, కృపాచారి, జగదీశ్ పాల్గొన్నారు.


స్ట్రాంగ్‌రూమ్ వద్ద రికార్డులను పరిశీలిస్తున్న పృథ్వీరాజ్

## స్ట్రాంగ్‌రూమ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నర్సాపూర్, నవంబర్15: నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను జిల్లా ఎన్నికల పరిశీలకుడు పృథ్వీరాజ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు సిబ్బందికి తగు సూచనలను, సలహాలను అందజేశారు. వీరితో పాటు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కమలాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.


చిట్కుల్‌లో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎన్నిక అధికారి

## పోలింగ్ బూత్ పరిశీలన

చిలిపిచెడ్, నవంబర్ 15: ప్రతి పోలింగ్ బూత్‌లో నీటి సౌకర్యం, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఎన్నిక పోలింగ్ అధికారి జగన్నాథం సూచించారు. బుధవారం మండలంలోని చిట్కుల్ పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతి ఉన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం ముమ్మరం

శివ్వంపేట, నవంబర్ 15: శివ్వంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం మండలంలోని గూడూరు, చిన్నగొట్టిముక్ల, రెడ్యతండాతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమాల్లో సర్పంచ్ స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ చరణ్, బీఆర్ఎస్ నాయకులు యాదాగౌడ్, కొత్తగొల్ల యాదయ్య, హనుమంతు, ఆంజనేయులు, నర్సయ్య, నగేశ్, ఎండీ చాంద్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


గూడూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## 21లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ

కొల్చారం, నవంబర్ 15: కొల్చారం మండలంలో ఎన్నికల ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహసీల్దార్ మహ్మద్ గఫార్‌మియా ప్రారంభించారు. బీఎల్‌వోలకు బుధవారం ఓటరు స్లిప్పులను అందజేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈనెల 15వ తేదీ నుంచి 21వ తేదీలోగా ప్రతి ఇంటికీ బూత్ లెవల్ అధికారులతో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియామవళి, సీ విజిల్ కరపత్రాలను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని సెక్టోరియల్ అధికారులు, ఏఆర్‌వోలు పర్యవేక్షిస్తారని తహసీల్దార్ వెల్లడించారు.


చిలిపిచెడ్: జగ్గంపేటలో బీఆర్ఎస్ కరపత్రాలతో మహిళలకు ఓటు వేయాలని తెలుపుతున్న ప్రసన్నరెడ్డి

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

చిలిపిచెడ్, నవంబర్15: గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని మండల బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు మీన్నా ప్రసన్నరెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం చిలిపిచెడ్ మండలంలోని జగ్గంపేటలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ.. ప్రజలకు, రైతులకు, మహిళలకు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


పోతంశెట్‌పల్లిలో నర్సరీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

## నర్సరీలను సిద్ధం చేయాలి

కొల్చారం, నవంబర్ 15: మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీ పనులు, పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో గణేశ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. కొంగోడు, నాయిన్‌జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, అంసాన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో వచ్చే వానకాలం సీజన్‌కు అవసరమైన మొక్కలను పెంచేందుకు నర్సరీలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు రాజేందర్, అరుంధతి, సౌజన్య పాల్గొన్నారు.

# ఓటుతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి

చిన్నశంకరంపేట/నర్సాపూర్/వెల్దుర్తి, నవంబర్15: ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ప్రిన్సిపాల్ నాగేందర్ సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలోనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ నర్సాపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్నికల నిర్వహణపై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీశైలం, ఉపాధ్యాయులు జగదాంబ, మల్లయ్య, షరీఫ్, పీఈటీ శేఖర్, సీఆర్‌పీ రాధాగోపాల్ పాల్గొన్నారు.

☛ ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని 18 ఏండ్లు నిండగానే ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని వెల్దుర్తి మండలంలోని కుకునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీతారాం తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులతో 'మాక్ పోలింగ్' నిర్వహించి, ఎన్నికల నిర్వహణ, విధానం, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.


చిన్నశంకరంపేట: ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



బ్రాహ్మణపల్లి: మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు